

రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకుందాం

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్: బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. అల్వాల్‌లో మాజీ ఎమ్మెల్యే కనకారెడ్డి నివాసంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన శనివారం బూత్ లెవెల్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రావుల అంజయ్య, మల్లేష్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, సూర్యప్రకాష్‌రెడ్డి, యాదగిరిగౌడ్, సుభాష్, లింగారెడ్డి, రాజేందర్, వీణ, శ్రీమద్‌రెడ్డి, రేణుక, నందిని తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

బీఆర్ఎస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

గౌతంనగర్: మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గౌతంనగర్ డివిజన్ షికారి మల్లయ్య గార్డెన్‌లో కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు కృషి చేయాలన్నారు.

ఓటు వేయడం బాధ్యత

రాచకొండ సీపీ తరుణ్‌జోషి

గౌతంనగర్: లోక్‌సభ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలని రాచకొండ కమిషనర్ తరుణ్‌జోషి అన్నారు. ప్రజల్లో ఓటు వినియోగం గురించి అవగాహన కల్పించడానికి లెట్స్ ఓట్ ఎన్జీవో ఆధ్వర్యంలో శనివారం మల్కాజిగిరి చౌరస్తా నుంచి సఫిల్‌గూడ పార్కు వరకు లెట్స్ ఓట్ వాకథాన్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కమిషనర్ ర్యాలీలో పాల్గొని ఓటు వేసేలా ప్రతిజ్ఞ చేయించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వేయడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని ఆయన అన్నారు. ఎవరూ ఓటింగ్‌కు దూరంగా ఉండకూడదని పేర్కొన్నారు. కార్యక్రమంలో లెట్స్ ఓట్ ఎన్జీవో కన్వీనర్ రాధాకృష్ణతో పాటు ఆ సంస్థ సభ్యులు, పలువురు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఓటు వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేయిస్తున్న సీపీ తరుణ్‌జోషి

చర్లపల్లి జైల్‌లో జైల్ అదాలత్

కుషాయిగూడ: చర్లపల్లి కేంద్ర కారాగారంలో శనివారం జైల్ అదాలత్‌ను నిర్వహించారు. జస్టిస్ పవన్ ఆధ్వర్యంలో ఐదుగురికి సంబంధించి 25 కేసులను పరిష్కారం చూపారు. జైల్ అదాలత్‌లతో సత్వర న్యాయంతో పాటుగా ఖైదీలకు న్యాయసాయం అందుతుందని జైల్ పర్యవేక్షణాధికారి సంతోష్‌కుమార్‌రాయ్ తెలిపారు. అదాలత్‌లో జైల్ ఉప పర్యవేణాధికారులు కాళిదాసు, శశికాంత్, జైలర్లు రామకృష్ణ, సత్తెయ్యతో పాటు సామంత్‌రెడ్డి, నెహ్రూ పాల్గొన్నారు.



నేడు ఉప్పల్‌లో కేటీఆర్ రోడ్ షో


ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఉప్పల్: మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఆదివారం ఉప్పల్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ రోడ్‌షో ఉన్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సాయంత్రం 5 గంటలకు ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి ప్రారంభమవుతుందన్నారు. ఈ మేరకు పార్టీ నేతలు, పోలీస్ అధికారులతో కలిసి ఆయన శనివారం ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఆరిటికాయల భాస్కర్, ఆకుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌బీకాలనీలో బీఆర్ఎస్ ప్రచారం

కుషాయిగూడ: బీఆర్ఎస్ మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా కార్పొరేటర్ ప్రభుదాస్ మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌లో శనివారం ప్రచారం చేశారు.



రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు అభినందనీయం

అల్వాల్: రెడ్డి కార్పొరేషన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలంగాణ రెడ్డి జేఏసీ ప్రతినిధులు అన్నారు. అల్వాల్‌కు చెందిన రెడ్డి జేఏసీ అధ్యక్షుడు తోట దశ్మంత్‌రెడ్డిని కలిసి శనివారం అల్వాల్‌లో తెలంగాణ రెడ్డి జేఏసీ అధ్యక్షులు అప్పమ్మగారి రామిరెడ్డి నరసింహారెడ్డి, హరినాథ్‌రెడ్డి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ రెడ్డి జేఏసీ తరఫున ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో స్థానిక రెడ్డి నేతలు కొండల్‌రెడ్డి, బలవంత్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.


తోట దశ్మంత్‌రెడ్డిని సన్మానిస్తున్న రెడ్డి జేఏసీ నేతలు

కేసీఆర్ కుటుంబం జైలుకే..

గౌతంనగర్: ఇటీవల దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు జైలుకు వెళ్లడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే, మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మల్కాజిగిరిలోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పోలీసు అధికారుల అండదండలతో ఫోన్లు ట్యాపింగ్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ కుటుంబం త్వరలో జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావును అరెస్టు చేసి జైలుకు పంపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మైనంపల్లి విజ్ఞప్తి చేశారు. సిద్దిపేటలో మాజీ మంత్రి హరీష్‌రావు అక్రమాలు ఎక్కువయ్యాయన్నారు. అక్కడ హరీష్‌రావు బాధితులకు తాను అండగా ఉంటానన్నారు. త్వరలో హరీష్‌రావును జైలుకు పంపిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఆగస్టు 15లోగా అమలు చేయకపోతే రాజీనామా చేస్తానని హరీష్‌రావు చెప్పాడని, స్పీకర్ ఫార్మెట్‌లో రాజీనామా చేస్తే హరీష్‌రావుపై తాను పోటీ చేస్తానని మైనంపల్లి సవాల్ విసిరారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

శ్రవణ్ కుటుంబాన్ని ఆదుకుంటాం

బోడుప్పల్: బీఆర్ఎస్ బైక్ ర్యాలీలో దురదృష్టవశాత్తు జరిగిన ఘటనలో మృతి చెందిన శ్రవణ్ కుటుంబాన్ని బీఆర్ఎస్ అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆ పార్టీ బోడుప్పల్ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి వెల్లడించారు. బోడుప్పల్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో చురుకైన కార్యకర్తగా ఉన్న శ్రవణ్ మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేశారు. గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్తలు శ్రీశైలం, సంతోష్‌కు హాస్పిటల్‌లో అయ్యే ఖర్చులను పార్టీ చెల్లిస్తుందన్నారు.



ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు


విద్యార్థులకు బహుమతులు అందజేసిన నీలిమా

బోడుప్పల్: విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యాజ్యోతి ఉన్నత పాఠశాల డైరెక్టర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో శివాజీకి 10/10కి జీపీఏ సాధించగా, అశ్విత 10/9.8, నిఖిత 10/9.7, శివాణి, గణేష్, సుశాంత్, మెహక్ 10/9.5, సంపత్, నరేంద్ర, రాజేష్, పూజ 10/9.3, రియనాజ్, సునీల్ పాటిల్, మహేష్‌బాబు 10/9.0 జీపీఏ సాధించినట్లు వెల్లడించారు. డైరెక్టర్ అనిల్ అయ్యంగార్, ప్రిన్సిపాల్ నీలిమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్పీ భారతికి సత్కారం



గౌతంనగర్: ప్రపంచ పత్రిక దినోత్సవం సందర్భంగా నగరంలో శనివారం రాత్రి జరిగిన పత్రిక ప్రాముఖ్యత అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో కేంద్ర సంగీత నాటక అకాడమి సభ్యురాలు, కూచిపూడి నాట్య గురువు డాక్టర్ లయన్ ఎస్పీ భారతిని సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా సన్మానించారు.

నిరంతర సేవకుడు వైష్ణవీ ప్రసాద్‌ను గెలిపించాలి



నాగోలు: బ్రహ్మశ్రీ సుభాష్ పత్రిజీ ఆశీస్సులతో.. పిరమిడ్ పార్టీ మద్దతుతో మల్కాజిగిరి లోకసభ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలని పెండ్యాల శేషసాయి వరప్రసాద్ (వైష్ణవీ ప్రసాద్) కోరారు. శనివారం బ్రహ్మశ్రీ సుభాష్ పత్రిజీ శిష్యురాలు శివపార్వతి మాతాజీ, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. శివపార్వతి మాతాజీ ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఉప్పల్, ఎల్‌బీనగర్, మేడ్చల్ నియోజకవర్గ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్లూట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, సుబ్రహ్మణం పాల్గొన్నారు.

గుండె గు‘బిల్లు’

మల్కాజ్‌గిరిలో ఓ వినియోగదారునికి రూ.1,75,173 బిల్లు జారీ

సాక్షి, సిటీబ్యూరో: మల్కాజిగిరి వసంతపురి కాలనీకి చెందిన నవీన్ కుమార్ అనే వినియోగదారునికి దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ షాక్ ఇచ్చింది. ఇటీవల జారీ చేసిన నెలవారి విద్యుత్ బిల్లును చూసి ఆయన షాక్ తిన్నాడు. నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే..వినియోగదారునికి (సర్వీసు నంబర్ 280430631) ఏకంగా రూ.1,75,173 కరెంటు బిల్లును చేతికిచ్చారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసేందుకు వెళితే వారు స్పందించడం లేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనకు అంతకు ముందు రెండు నెలలు..మార్చిలో రూ.600, ఏప్రిల్‌లో రూ.1,438 బిల్లు వచ్చింది. మేలో ఏకంగా రూ.1,75,173 బిల్లు రావడాన్ని చూసి ఆయన ఆశ్చర్య పోయాడు. సోషల్ మీడియాలో ఈ బిల్లు చక్కర్లు కొట్టడంతో అధికారులు అప్రమత్తమై..జరిగిన పొరపాటును చక్కదిద్దినట్లు తెలిసింది. రూ.1438 బిల్లు జారీ చేశారు.





అంకితభావంతో ప్రజాసేవ చేయాలి


కేక్ కట్ చేస్తున్న బోడుప్పల్ మేయర్ బుచ్చిరెడ్డి

బోడుప్పల్: ప్రజాప్రతినిధులు అంకిత భావంతో ప్రజాసేవ చేయాలని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. బోడుప్పల్ 28వ డివిజన్ కార్పొరేటర్ చీరాల నర్సింహ పుట్టిన రోజు పురస్కరించుకుని కేక్ కట్ చేసి శాలువతో ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొత్త చక్రపాణిగౌడ్, కాటపల్లి రాంచంద్రారెడ్డి, కొత్త రవిగౌడ్, మీసాల కృష్ణ చంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపు కోసం కృషి చేద్దాం..


ప్రచారంలో తుప్పత్ ఆనంద్

బోడుప్పల్: బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం కృషి చేద్దామని మేడ్చల్ రూరల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తుప్పత్ ఆనంద్ పిలుపునిచ్చారు. బోడుప్పల్ 14వ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో కార్యకర్తలు, నాయకులతో కలిసి శనివారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.



